# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ శనివారం, 19 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 263 పేజీలు 08 వెల : 6/-


## హైదరాబాద్‌లో 10 వేల కోట్లతో

# ఏఐ డేటా సెంటర్ క్లస్టర్..

### జపాన్ తో త్రైపాక్షిక ఒప్పందం

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సేవల్లో ప్రపంచ ప్రఖ్యాతి గడించిన ఎన్‌టీటీ డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ లు సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్‌ను నిర్మించేందుకు త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడు తూ.. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టులతో పాటు, ఎన్‌టీటీ డేటా భారీ పెట్టుబడి ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా మరింత బలపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్‌ల నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ శరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో 400 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ నిర్మితమవుతుంది. 25,000 జీపీయూలతో భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్‌కంప్యూటింగ్



మౌలిక సదుపాయాలను ఈ క్లస్టర్ అందిస్తుంది. తెలంగాణను దేశంలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందుతోంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఆధారిత సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తుంది. ఈ ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను 500 మెగావాట్ల వరకు గ్రిడ్ విద్యుత్‌తో, మిగిలినది పునరుత్పాదక శక్తి ద్వారా నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంభిస్తారు. ఈ ప్రాజెక్టును ఉన్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. తెలంగాణలోని విద్యా సంస్థలతో భాగస్వామ్యంతో ఈ క్యాంపస్ ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది, రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదపడుతుంది.

# మా చట్టాలు ఉల్లంఘించొద్దు

## విదేశీ విద్యార్థులకు అమెరికా హెచ్చరిక



**న్యూఢిల్లీ :** అమెరికా చట్టాలను ఉల్లంఘించడానికి ప్రయత్నించే విదేశీ విద్యార్థులు బహిష్కరణతో పాటు పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ దేశ విదేశాంగ శాఖ హెచ్చరించింది. అక్రమ వలసల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం ఇమిగ్రేషన్ చట్టాలను కఠినంగా అమలు చేస్తోందని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మార్గరెట్ మెక్‌లియోడ్ వెల్లడించారు. 'మా చట్టాలను పాటించేవారికి అమెరికా మంచి అవకాశాలు కల్పిస్తుంది. కానీ చట్టాన్ని ఉల్లంఘించేవారు తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొంటారు' అని ఆమె స్పష్టం చేశారు. పీటీఐకి వర్చువల్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. జరిమానా పడకుండా ఉండాలంటే అమెరికా చట్టాలకు, వీసా ప్రమాణాలకు కట్టుబడి ఉండాలని చెప్పారు. సరిహద్దు భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, చట్టాలను ఉల్లంఘించి దేశంలోకి చొరబడేవారిని స్వాగతించబోమని పేర్కొన్నారు. భారతీయుల బంధువులతో సహా అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారంతా స్వచ్ఛందంగా తమ దేశానికి తిరిగి వెళ్లిపోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. 'మీ స్వదేశాలకు తిరిగి వెళ్లడానికి ఇంకా అవకాశం ఉంది. అందు కోసం డీహెచ్ఎసను సంప్రదించాలి. లేదా సీబీపీ యాప్‌ను ఉపయోగించాలి' అని మార్గరెట్ సూచించారు. కాగా, 2023-24 విద్యా సంవత్సరంలో 3.3 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు అమెరికాలోని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందారు. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 23 శాతం అధికం. అయితే ట్రంప్ రెండో సారి అధికారం చేపట్టిన తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలో భారతీయ విద్యార్థులకు జారీ చేసిన వీసాల సంఖ్య 30శాతం తగ్గుదల నమోదైంది.

మిగతా 7లో..

## నేషనల్ హెరాల్ కేసు


# ఇప్పటిది కాదు



### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నేషనల్ హెరాల్ కేసు ఇప్పటిది కాదని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని చెప్పే కాంగ్రెస్ నేతలు, దేశాన్ని పాలించామని చెప్పే వాళ్లు ఎందుకు చట్టాన్ని గౌరవించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిఆరెస్ దేశ ఐక్యత కోరుకుంటారా, విచ్ఛిన్నం కోరుకుంటారా, అనేది ఈ నెలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిపోతుందని అన్నారు. పార్టీల కార్పొరేటర్లు మాత్రం ఆత్మ ప్రభోదం ప్రకారం ఓటు వేయాలని ఆయన కోరారు. శుక్రవారం నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాక్ పోలింగ్‌లో అందరూ కరెక్ట్‌గా ఓట్లు వేశారని, రేపు ఎన్నికల్లో కూడా ఇలానే ఓటు వేయాలని కోరారు. గ్రేటర్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థల ఓట్లలో ఎంఐఎం తర్వాత రెండవ స్థానంలో బీజేపీ ఉందని, మూడో స్థానంలో టిఆర్ఎస్, నాలుగు స్థానంలో కాంగ్రెస్ ఉందని తెలిపారు. అతి తక్కువ కాలంలో ప్రజలచేత ఛీ కొట్టించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. చట్టం ఇచ్చిన జడ్జిమెంట్‌ను ఎందుకు కాదంటున్నారో సమాధానం చెప్పాలని కోరారు. భాష మీద నియంత్రణ లేదు, సభ్యత లేదు, సంస్కారం లేదు, నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. ఇక మీకు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. కెసిఆర్ కూడా గతంలో ఇదే భాష మాట్లాడారని, ఆయనకు ఏం గతి పట్టిందో చూశామని తెలిపారు.



పంజాబ్ అదుర్స్..

7లో..

# భూ భారతితో సామాన్య రైతులకు న్యాయం

- రాష్ట్ర ప్రభుత్వ లక్ష్మని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం 2025 సామాన్య రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉంటుందని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్మని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవన్యూ సదస్సుకు రాష్ట్ర రెవన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణా రావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ద ప్రకాష్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని, రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలు తీర్చుతామంటూ 2020 సంవత్సరంలో ధరణి పోర్టల్ తీసుకువచ్చి గులాబీ నాయకులు ఇష్టా రీతిని వారి పేర్లపై వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని, చట్టాన్ని చుట్టంగా మలుచుకుని రైతు బంధు పొందారు తప్పా సామన్య పేదరైతుకు న్యాయం జరిగిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి సామాన్య రైతుకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చిన మేరకు భూ భారతి చట్టం 2025 తీసుకువచ్చామని పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాదా బైనామాద్వారా రైతులు పెట్టుకున్న దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల 24 వేలు ఆన్‌లైన్ లో ఉన్నాయని, అన్నింటికీ భూ భారతిలో అవకాశం కల్పించి రైతులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామన్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు శాశ్వత పరిష్కారం

మిగతా 7లో..

# రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు గ్లోబల్ గుర్తింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జిఐఏ) గ్లోబల్ గుర్తింపు పొందింది. ఎయిర్‌పోర్టు కార్బన్ అక్రెడిటేషన్ (ఏసిఏ) ప్రోగ్రాంలో అత్యున్నతమైన లెవల్ 5 కార్బన్ అక్రెడిటేషన్‌ను ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్‌తో ఈ గుర్తింపును దక్కించుకుంది. విమానాశ్రయాలు తమ కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను అంచనా వేయడానికి ఈ ఏసిఏ ప్రోగ్రాం స్టాండర్డ్‌గా పరిగణిస్తారు. ఇందులో మొత్తం ఏడు స్థాయిలు ఉంటాయి. లెవల్ ఒకటిలో మ్యాపింగ్, లెవల్ 2లో రిడక్షన్, లెవల్ 3లో ఆప్టిమైజేషన్, లెవల్ 3ంలో న్యూట్రాలిటి, లెవల్ 4లో ట్రాన్స్‌ఫార్మేషన్ , లెవల్ 4ంలో ట్రాన్సిషన్, అత్యున్నతమైన లెవల్ 5 గుర్తింపు ఇస్తారు. ఈ లెవల్ 5 గుర్తింపులో భాగంగా జిహెచ్ఐఏఎల్ విమానాశ్రయం ఏసిఐ ఆసియా-పసిఫిక్ అండ్ మిడ్లీస్ట్ ప్రాంతంలో ఈ స్థాయిని పొందిన టాప్ నాలుగు విమానాశ్రయాల్లో ఒకటిగా నిలిపింది. ఇది ఆర్‌జిఐఏ గ్లోబల్ క్లైమేట్ గోల్స్‌తో అనుసంధానమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని శంషాబాద్ విమానాశ్రయ అధికారులు తెలిపారు. స్రోప్ 1, స్రోప్ 1లో భాగంగా కార్బన్ ఉద్గారాలను నెట్ జీరో స్థాయిలో కొనసాగించడమే కాకుండా, 2050 లేదా అంతకంటే ముందే స్రోప్ 3లో ఉద్గారాలను నెట్ జీరోగా మార్చే దిశగా ఈ ఎయిర్‌పోర్టు కృషి చేసిందని ఏసిఏ ప్రోగ్రాం తన స్టాండర్డ్‌తో పేర్కొంది. ఈ సందర్భంగా జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్ ఈడి అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, ఏసిఐ ఆసియా పసిఫిక్ అండ్ మిడ్లీస్ట్ ప్రెసిడెంట్ ఎస్‌జికె కిషోర్ మాట్లాడుతూ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ స్కోప్1 %డ% 2 ఉద్గారాలను నెట్ జీరోగా ఉంచేందుకు కృషిని చేస్తూనే, స్కోప్ 3 నెట్ జీరో లక్ష్యాన్ని 2050 నాటికి సాధించేందుకు స్టేక్‌హోల్డర్లతో కలిసి పనిచేస్తుందన్నారు. ఏసిఐ ఆసియా పసిఫిక్ అండ్ మిడ్లీస్ట్ డైరెక్టర్ జనరల్ స్టెఫానో బారోన్సీ మాట్లాడుతూ పర్యావరణ స్థిరత్వంలో భారతీయ విమానాశ్రయాలు ముందుండటం గర్వకారణమన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ప్రతి పక్షాల పై కేసులు నమోదు చేయడం సరికాదు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కేసులు నమోదు చేసి భయాందోళనకు గురి చేసే విధంగా వ్యవహరిస్తుందని బోధన్ కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. నేషనల్ హెరాల్డ్ కేసులో యూపీఏ మాజీ చైర్మన్ సోనియాగాంధీని,ఎంపీ రాహుల్ గాంధీ పేరును చేర్చడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ,అమిత్ షాలు ప్రతి పక్షాల నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.బిజెపి ప్రభుత్వం ప్రతి పక్ష నేతల పై చేస్తున్న ఆరోపణలు ప్రజలను తప్పు దారి పట్టించే విధంగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి,టౌన్ యూత్ ప్రెసిడెంట్ తల్లారి నవీన్,మీర్ నజీర్ అలీ,నాయకులు గుండేటి రాములు,హర్షద్ జుంబాలి,భూమేష్, కిషోర్, కలీం ,సాయి కృష్ణ, హైమత్,సలీం ,ఇమ్రాన్,ఆర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్దుర్కిలో అఖండ హరినామ సప్తహ...

● 24న ధ్వజస్తంభ ఆవిష్కరణ.. 25న మాహ అన్నదాన వితరణ...


టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో 37వ అఖండ హరిణామ సప్తహ శుక్రవారం నుండి ఈనెల 25 శుక్రవారం వరకు గ్రామంలోని హనుమాన్,విఠలేశ్వరుని ఆలయాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..37 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక కార్యక్రమం ఏడు రోజుల పాటు భగవంతుని నామస్మరణతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు నిర్వహించే భజన కీర్తనలలో ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొని భక్తులకు ప్రవచనాలు చేస్తారని అన్నారు.37వ అఖండ హరినామసప్తహ కార్యక్రమంలో భాగంగా 24న ధ్వజస్తంభ ప్రతిష్ట మహొత్సవం, 25న భక్తులకు కపాలి ప్రకాష్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు గంగాధర్,కోశాధికారి సాయి పటేల్,మాజీ ఎంపీటీసీ లక్ష్మి రాజన్న,ప్రకాష్ పటేల్,గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డి,రామ్ జి,దిగంబర్ లక్ష్మణ్, సాయిలు, పీరాజీ,దత్తు పటేల్,అశోక్,అర్చకులు సిద్దాయప్ప,శివ ప్రసాద్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాలురా మండలంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

భారత రాజ్యాంగాన్ని కాపాడుకో వడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు.శుక్రవారం సాలుర మండలంలోని కుమ్మన్ పల్లి, సాలంపాద్ గ్రామాలలో జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు భారత రాజ్యాంగ గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డి నాగేశ్వరరావు ,సహకార సంఘాల అధ్యక్షులు మందర్నా రవి,కాంగ్రెస్ నాయకులు వై నరెందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఇంచార్జ్ చైర్మన్ చీల శంకర్, అల్లే రమేష్,ఎన్ ఎస్ యూఐ అనిల్, ఖాజాపూర్ అశోక్,సాలుర క్యాంప్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు,పాల్గొన్నారు.

## ఐకెపి,సొసైటీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు : రైతులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

క్రమపద్ధతిలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామ రైతులు శుక్రవారం కోరారు.గత 15 రోజుల క్రితం కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని ఐకెపి,సొసైటీలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.వరి కొనుగోలుకు ఆలస్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టం వచ్చినట్లు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో చిన్న సన్నకారు రైతులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు
- నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం డిచ్పల్లి మండలంలోని నడిపల్లిలో, మోపాల్ మండల కేంద్రంలో గల రైతు వేదికలలో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉ ంటుందని సూచించారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.ఈ సదస్సులలో ర్డీఓ రాజేంద్ర కుమార్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్,నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్పల్లి మండల స్పెషల్ ఆఫీసర్ యోహాన్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ జేపీసీ జిల్లా చైర్మన్ గా నాశెట్టి సుమన్ కుమార్





### టీజీఈ జేఏసీ జిల్లా కన్వీనర్ గా టీజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గా నాశెట్టి సుమన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరీ శ్రీనివాస్ ఆదేశానుసారం టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో టీజీఈ జేఏసీ జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు సమావేశము అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా టీజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ.. టీజీఈ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పేరును ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ పదవికి ప్రతిపాదించగా టీజీఈ జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులందరూ చప్పట్లతో ముక్తకంఠంతో అంగీకరించారు. దీంతో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.టీజీఈ జేఏసీ జిల్లా కన్వీనర్ గా టీజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, కో కన్వీనర్ గా పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డిని, కో చైర్మన్ లు గా యూటీఎఫ్ రమేష్, టి జి ఆర్ ఈ ఎల్. రమణ రెడ్డి,ఎస్ టి యు ధర్మేందర్, క్లాస్ ఫోర్ అసోసియేషన్ శ్రీనివాస్, టిఆర్టిఎఫ్ కృష్ణారెడ్డి, టీపీటీఎఫ్ సురేష్, టి టి యు రాము లతీకర్, గవర్నమెంట్ జేయల్స్ అసోసియేషన్ నర్సయ్య, డీటీఎఫ్ బాలయ్య, పెన్షనర్ అసోసియేషన్ రవీందర్, వైస్ చైర్మన్ గా టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీజీవో జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర కమిటీ కూర్పు మేరకు జిల్లాలో కూర్పు ఏర్పరచుకొని ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం రాష్ట్ర కమిటీ తెలిపిన 57 అంశాల ఉ ద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన కార్యచరణ ప్రకారంగా జిల్లాలో కూడా ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# మోడల్ పరీక్షలు విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

**విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి**

**ఎస్సార్ విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన ఎస్సార్ విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకాంత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ అధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటర్ 900 మంది విద్యార్థులకు నిర్వహించిన మోడల్ ఎఫ్ సెట్ - నీట్ పరీక్ష పత్రాన్ని కంటేశ్వర్ లోని ఎస్సార్ (ఎమ్మెస్సార్) క్యాంపస్ లో విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎఫ్ సెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ ఎఫ్ సెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిర్వహించే పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ఉపయోగమని వీటన్నిటికైనా ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో ఉపయోగం అని అందుకు ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా నాయకత్వం అయినా అభినందించారు. ఏఐటీయూసీ నిజామాబాద్ జిల్లా నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ... విద్యార్థులు ఎఫ్సెట్ పరీక్ష విషయంలో మనోధైర్యం కోల్పోకుండా ధైర్యం తోటి రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం, ఎస్సార్ కాలేజ్ ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు కుషాల్, వంశీ, కార్తీక్, శిరీష, నరేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)లో కంట్రోల్ రూం ఏర్పాటు

**టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6644 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చు**

**త్రాగునీటి సమస్యకు సెల్ : 7382844951, ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులకు సెల్ : 7382844769**

**ఈ నంబర్లకు వాట్స్అప్ సమాచారం అందజేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లాలో ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా, ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6644 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలు, తాగునీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. అదేవిధంగా, తాగునీటి సమస్య ఉన్నట్లయితే సెల్ నెంబర్ :7382844951 కు, ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ :7382844769 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.కు మెయిల్ ద్వారా కూడా సమాచారం తెలియ జేయవచ్చని అన్నారు. జిల్లా ప్రజలు, రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

TIMES OF VARTHA (19-04-2025)m_times of varha main (13-2).qxd 4/19/2025 6:03 AM Page 3

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని అక్రమంగా తీసుకువచ్చి, వినియోగించడంతోపాటు గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ ఏసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేలాల, కిష్టాపూర్ గ్రామాలకు చెందిన దుర్గం సాయి కార్తీక్, సుందిళ్ళ సంపత్, ప్యాగా శేఖర్ అను 3గురు వ్యక్తులు అప్పుడప్పుడు ఆసిఫాబాద్ కి వారి మోటార్ వాహనాల పై వెళ్ళి, అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి సుమారు 500 గ్రాముల వరకు గంజాయిని కొనుక్కొని వచ్చి, కొంత గంజాయిని తాగుతూ, మిగిలిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ లుగా చేసి, ఒక్కో ప్యాకెట్ కి 500 రూపాయల చొప్పున గంజాయి తాగే వారికి అమ్ముతూ, వచ్చిన డబ్బులను జల్సాలకి వాడుకుంటారని తెలిపారు. వారం రోజుల క్రితం వారు వారి ద్విచక్ర వాహనంపై ఆసిఫాబాద్ కు వెళ్ళి, అక్కడ



గుర్తుతెలియని వ్యక్తి దగ్గర సుమారు 500 గ్రాముల గంజాయిని 5వేల రూపాయలకి కొనుక్కొని వచ్చి, కొంచెం గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లు చేసి, గంజాయి తాగే చుట్టూ పక్కల ఏరియాలో వారికి అమ్మి, వచ్చిన డబ్బులను జల్సాలకి వాడుకున్నారు. మిగిలిన గంజాయిని సుందిళ్ళ సంపత్ వద్ద ఉంచి, శుక్రవారం ఈ ముగ్గురు వ్యక్తులు గంజాయిని ఎవరికైనా అమ్ముదామని పట్టుకొని వచ్చి, వేళాల లోని ఇసుక క్వారీ వద్ద ఉండగా, పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని వివరించారు. వారిని విచారించి, సుందిళ్ళ సంపత్ వద్ద నుండి 290 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనం (టిఎస్07ఇక్యూ5592) ను, అదేవిధంగా దుర్గం సాయి కార్తీక్ నుండి సెల్ ఫోన్, ద్విచక్ర వాహనం (ఏపి12ఎం1641) ను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్, జైపూర్ ఎస్ఐ జి శ్రీధర్, అదనపు ఎస్ఐ వి రామలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వ మానవాళి శ్రేయస్సుకై ఏసుక్రీస్తు శిలువ మరణం



### బెతెస్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సర్వ మాలి మానవాళి శ్రేయస్సు కోసం ఏసుక్రీస్తు శిలువ మరణం పొందాడని బెతెస్తా వాలంటరీ ట్రస్ట్ అధ్యక్షుడు కే ఆనంద్ తెలిపారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాల చెట్టు ప్రాంతంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె ఆనంద్ మాట్లాడుతూ, ఏసుక్రీస్తు శిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారంగా పాటించడం జరుగుతుందని. వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు స్టీఫెన్, డబ్ల్యు సురేందర్, సిహెచ్ మల్లేష్, జాన్ లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో శుక్రవారం క్రైస్తవులు శుకవారం ఉపవాస ప్రార్ధనలతో గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహిస్తూ, యేసు క్రీస్తు శిలువపై పలికిన 7 వాఖ్యలను ధ్యానించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవ బంటు జెర్మీయా మాట్లాడుతూ, క్రీస్తు ప్రేమ, త్యాగం, క్షమ అందరికీ అనుసరణీయమన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు జీవితాన్ని గుర్తు చేసుకోవటం, ప్రపంచ మానవాళి కోసం ఆయన పడిన తపన ప్రజలందరికీ గుర్తు చేయటం గొప్ప విషయమని తెలిపారు. క్రీస్తు జీవితాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని, యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటి సభ్యులు రవి, రాజరత్నం, సంజీవయ్య, కిషోర్, సంధ్య, రీటా, మధుసూదన్ లు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు.క్రీస్తుసిలువ వేయబడిన రోజును స్మరించుకుంటూ మండల కేంద్రంలోని బేతనియా ఫెలోషిప్ చర్చితో పాటు వద్దేపల్లి,ఎమ్మెస్సిఫారం, పోచారం,ఏఆర్పీక్యాంప్,తదితర గ్రామాలలో గుడ్ ఫ్రైడేను క్రిస్టియన్లు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.యేసుక్రీస్తు సిలువలో చివరిగా పలికిన ఏడు మాటలను ఎడపల్లి చర్చి ఫాదర్ తిమోతి రాజు భక్తులకు బోధించారు.గుడ్ఫ్రైడే ఆవశ్యకతను తెలియజేశారు. క్రీస్తు మరణించి తిరిగి లేచిన దినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఈస్టర్ వేడుకలు నిర్వహించనున్నట్లు పాస్టర్ తిమోతిరాజు తెలిపారు.అనంతరం పలు చర్చిల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మైన్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన ఏఐటీయూసీ




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిపై గని యజమాన్యం గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)తో నిర్వహించిన మైన్ కమిటీ సమావేశాన్ని ఏఐటియుసి మైన్ కమిటీ సభ్యులు బహిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని బైకాట్ చేస్తూ, సమావేశం నుంచి బయటికి వచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ గని కార్యదర్శి గాండ్ల సంపత్ మాట్లాడుతూ, గనికి కొత్తగా వచ్చిన మేనేజర్ మొండి వైఖరికి నిరసనగా మైన్ కమిటీ కమిటీ సమావేశాన్ని బైకాట్ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో జరిగిన మైన్స్ కమిటీ సమావేశంలో యాజమాన్యం దృష్టి తీసుకు వచ్చిన సమస్యలను ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ విషయమై సభ్యులు గని మేనేజర్ ను ప్రశ్నిస్తే, మేనేజర్ నేను పిట్ కార్యదర్శితో మాట్లాడను, కమిటీ సభ్యులతోనే మాట్లాడతానని యూనియన్ ను కించపరిచేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా తానే గని మేనేజర్ నని అంటూ స్వయంగా కార్మికులకు తన ఫోన్ నెంబరు ఇచ్చి, ఏదైనా సమస్య ఉంటే యూనియన్లకు కు సంబంధం లేకుండా, నేరుగా తనని కలవాలని చెబుతూనే, కార్మికులు సమస్యలను ఆయనను కలిస్తే, వారితో ఇబ్బందిగా మాట్లాడటమే కాకుండా, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రశాంతంగా గని 107 శాతం బొగ్గు ఉత్పత్తి సాధిస్తే, కొత్తగా వచ్చిన మేనేజర్ కార్మికుల్లో అలజడి సృష్టిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా మేనేజర్ తన మొండి వైఖరిని మార్చుకోకుంటే గుర్తింపు కార్మిక సంఘంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్





గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు.మాక్లూర్ మండలం గుత్ప, కల్లడి, మెట్టు, జ్యోతి నగర్, బోర్గం, మానిక్ బండార్, అమ్రాద్, మాక్లూర్ కేంద్రం, మాధపూర్, గ్రామాల చర్చిలలో కుటుంబసభ్యులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తుసిలువ వేయబడిన రోజును గుడ్ ఫ్రైడేగా క్రిస్టియన్లు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. యేసు క్రీస్తుమానవాలికోసం కోరాడదెబ్బలు తిని, తలపై ముల్లకిరీటం పెట్టబడి, కాళ్ళలో చేతుల్లో, మేకులుకొట్టబడి శిలువను మోస్తూ, సిలువలో చివరిగా పలికిన ఏడు మాటలను క్రైస్తవ భక్తులకు చర్చిఫాదర్లు తెలియజేశారు. జీసస్ చూపినబాటలో నడవాలని సూచించారు, బైబిల్లో పొందుపరిచిన విదంగా ప్రేమ,నమ్మకం,విశ్వాసం, జాలి దయ, కరుణ సమాజం పట్ల బాధ్యత సేవగుణం,కలిగి జీవించాలని,చర్చి పెద్దలు( ఫాదర్లు) తెలియజేశారు. కార్యక్రంలో చర్చి కమిటి సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని సన్మానించిన న్యాయవాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల పెద్దపల్లి జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా జిల్లా న్యాయాధికార సేవా సంస్థ సమావేశం హాల్లో న్యాయవాదులు శాలువాలు, నెమెంటులు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో జిల్లా ప్రజలతో మమేకమై న్యాయ సేవలు అందించడం అభినందనీయమని రాబోయే రోజుల్లో ప్రజలకు సత్వర న్యాయం అందించిన కృషి చేయాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి డిఫెన్స్ కౌన్సిల్స్ రాజ్కుమార్ సుబేదార్,ఉదయ్ కృష్ణ, ప్రమోద్,ప్రమోద్, విష్వక్ సేన్, రవిబాబు, ఖలీద్, మహిపాల్, డి ఎల్ ఎస్ ఏ పర్యవేక్షకురాలు శైలజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ఉపాధ్యక్షునిగా తంగళ్ళపల్లి శ్రీనివాస చారి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాకు చెందినతంగళపెల్లి శ్రీనివాసా చారిని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ఉపాధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ లోని ఓ హోటల్లో వినియోగదారుల మండలి కార్యవర్గ సమావేశం జరిగింది. వినియోగదారుల జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించింది. తెలంగాణా రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో వినియోగదారుల ఉద్యమాన్ని పటిష్టవంతం చేయడంలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ స్వర్ణకారు నాయకుడు తంగళపెల్లి శ్రీనివాసా చారిని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ఉపాధ్యక్షుడుగా నియమించారు. తెలంగాణా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బి.ఐ.యస్. స్టాండర్డ్స్ కమిటీలను జూన్ 30వ తేదీ లోగా పూర్తిచేసి వినియోగదారులకు కల్తీ, నాసిరకం లేని వస్తు సేవలను అందించాలని ఆయా జిల్లా కలెక్టర్ లను కోరుతూ తీర్మానం ఆమోదించారు. ఈ కార్యవర్గ సమావేశంలో భారత వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, జిల్లా సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, నిజామాబాద్ జిల్లా ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ ఉద్యమ పటిష్టతకు పలు సూచనలు చేశారు.

## కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు నాలుగో రోజు కొనసాగాయి. నిజామాబాద్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఐదవ రోజు సందర్భంగా ఆర్కే ఇండస్ట్రీస్ ఖానాపూర్ రోడ్ లో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులకు, యాజమాన్యానికి అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి క్లుప్తంగా వివరించారు. ఇందులో భాగంగా 50 మంది కార్మికులు పాల్గొనగా నిజామాబాద్ అగ్నిమాపక కేంద్ర స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు, సిబ్బంది కే. సుమన్, బి. కిరణ్ కుమార్, ప్రశాంత్ గౌడ్, సురేందర్ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ టోర్నమెంట్

### పోలీసుల వినూత్న కార్యక్రమం

### ఏప్రిల్ 25 నుండి కబడ్డీ టోర్నమెంట్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు తాండూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ, యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు , డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తాండూరు సిఐ కుమారస్వామి తెలిపారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీంలు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చునని, మొత్తం 20 టీంలు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఏప్రిల్ 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారని తెలిపారు. యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చున్నారు. ఈ యువత ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని, కార్యక్రమాన్ని , పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్, మాదారం, కన్నెపల్లి ఎస్ఐ లు కిరణ్ కుమార్, సౌజన్య, గంగరాం లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఓ బీసీ మేలుకో రాజ్యాన్ని ఏలుకో

- రాజ్యాధికార సాధన బీసీలకు అంతిమ లక్ష్యం కావాలి - దాసు సురేశ్



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

ఫార్ములా 21 తో జిల్లా, పట్టణ ,మండల కమిటీల నిర్మాణం.. దేశం లో రాహుల్ గాంధీ భోదిస్తున్న సామాజిక న్యాయానికి, తెలంగాణలో అమలవుతున్న ప్రభుత్వ విధానాలకు లేని పొంతన...!42% పదవులు బీసీలకా అగ్రవర్ణాలకా పదవులు,పనులు,కాంట్రాక్టులు అన్నీ ముఖ్యమంత్రి సామాజిక వర్గానికే అని దాసు సురేశ్ మండిపాటు.. అన్ని స్థాయిలలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు. త్వరలోనే పూర్తి స్థాయి కమిటీల నియామకం, బీసీల బహిరంగ సభ బీసీ రాజ్యాధికార సమితి బీసీ రాజ్యాధికార సమితి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ నేతృత్వంలో మున్నూరు కాపు సంఘం భవనం దేవునిపల్లి కామారెడ్డి లో కాముని సుదర్శన్ నేత అధ్యక్షతన, కుమ్మరి యాదగిరి ఆద్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి దాసు సురేశ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు ..కులగణనతో తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.. అయితే రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి, రాష్ట్రంలో అమలు అవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతనలేదని ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు దక్కాల్సిన 42% అవకాశాలను , 4% జనాభా ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందినవారే ఈది ఏ విధమైన సామాజిక న్యాయమో ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉంది అన్నారు .ఇటీవల నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు, లోకాయుక్త, సీఎంఓ (ముఖ్యమంత్రి) కార్యాలయ అధికారులు, కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్యే, ఎంపీల కేటాయింపులు, ఉదయపూర్ డిక్లరేషన్ ఉల్లంఘన తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్న లోపభూయిష్ట విధానాలకు తార్కాణం అన్నారు.రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు.. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ఫార్ములా 21 ను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు..తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియకు కొనసాగిపుగా నూతన జిల్లాల పర్యటనను ఈ రోజు నుండి ప్రారంభింస్తున్నట్లు దాసు సురేశ్ తెలిపారు. తథనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్ ,రాష్ట్ర మహిళా సభ్యురాలు జంగోని స్వరూప ,ఉత్తర తెలంగాణ ఇన్చార్జి బుర్ర కుమార్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్, బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి సూర్య మల్లేశ్,కామారెడ్డి జిల్లా నాయకులు చింతల శంకర్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, జుక్కల్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి అశోక్ రాజ్, కో ఇన్చార్జి శ్రీనివాస్ యాదవ్, వివిధ మండల నాయకులు అంబాదాస్ , నవీన్,హరినాథ్ ఆర్య, శ్రీనివాస్, మంజుల, లక్ష్మీ, బీసీ యూత్ నాయకులు శ్రావణ్ కుమార్ గౌడ్, మహేష్, అరవింద్,యువకులు పాల్గొన్నారు.....

## ఉత్తునూర్ విడిసి చైర్మన్‌గా గుడ్ల శ్రీకాంత్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామ విడిసి చైర్మన్ గా గుడ్ల శ్రీకాంత్ రావు ఎన్నికయ్యారు. శుక్రవారం వి డి సి ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్ కు ముగ్గురు పోటీ చేశారు. అరిగే గణేష్ కు 4 ఓట్లు రాగా, గుడ్ల శ్రీకాంత్ రావుకు 17 ఓట్లు, గోగునూరు బాలయ్య కు 17 ఓట్లు సమానంగా వచ్చాయి. ఇద్దరి అభ్యర్థులను డ్రా తీయగా గుడ్ల శ్రీకాంత్ రావు గెలుపొందినట్టు ప్రకటించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీకాంత్ రావు మాట్లాడుతూ.ఆలయ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించినందుకు కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కోశాధికారిగా వాగుమరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. వైస్ చైర్మన్ గా మానంజి చిన్న వీరన్న, ప్రధాన కార్యదర్శిగా ఒడ్డె కిషన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ బేతాళ స్వామి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న

బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంత్రి అంజవ్వగణేష్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన బాన్స్వాడ బేతాళ స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం లాగానే ఈసారి సైతం బాన్సువాడ పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, బాన్సువాడ పట్టణ ప్రజలు అందరూ పాల్గొని ఈ ఉత్సవాన్ని జాతర, కుస్తీ పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సరం జాతర,కుస్తీ పోటీలను విజయవంతం చేయాలని ఈ జాతరలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించింది అని దేవుని సేవలో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని ఆమె తెలిపారు. పట్టణ ప్రజలు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ బేతాళ స్వామిని ప్రత్యక్షంగా కోరుకున్నానని బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంత్రి అంజవ్వ గణేష్ తెలిపారు.బండ్ల జాతరలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ప్రదర్శించిన బండ్లకు ఆమె ప్రథమ బహుమతిని అందజేయడం జరిగింది.

## ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్‌ను ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ లో మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజమ్మ గణేష్ సుమారు 2 లక్షల విలువ చేసే ఆటో మేటిక్ ప్యాడి క్లీనర్ ను ప్రారంభించారు . ఈ మిషన్ గంటకు మూడు ఎకరాల వడ్లను క్లిన్ చేస్తుందని జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద బాన్సువాడ , బీర్కుర్, ఎల్లారెడ్డి, బిక్కనూర్, 4 మార్కెట్ కమిటీ లకు ఒక్కకోటి చొప్పున ఇవ్వడం జరిగిందని తెలిపారు.గతంలో 6 గురు కలిసి చేసే పనిని ఇప్పుడు ఒకే రైతు ఉంటే సరిపోతుంది అని తెలిపారు .ఈ కార్యక్రమంలో డి ఏంఓ రమ్య, నాయకులు మంత్రి గణేష్ ,మార్కెట్ సెక్రటరీ నరేందర్, డైరక్టర్ నందు, రైతులు రఫీక్,భగవాన్, పాల్గొన్నారు.

## కుస్తీ పోటీలను తిలగించి విజేతలకు బహుమతి ప్రధానం చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:





బాన్సువాడ పట్టణ కేంద్రంలో శ్రీ బేతాళ స్వామి ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. కుస్తీ పోటీల లో భాగంగా మొదటి బహుమతి మద్నూర్ మండలం అంతాపుర్ గ్రామానికి చెందిన గంగారాంకి రూ.11 000ల నగదు బహుమతిని బహుకరించినా పోచారం .ఈ కుస్తీ పోటీల్లో బాన్సువాడ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు,కుస్తీ పోటీదారులు, పాల్గొన్నారు.

## నాయిని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేస్తాం

జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు హామీ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆదివాసి నాయిని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేస్తామని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు.జిల్లాలోని మంగనపల్లిలో ఆదివాసి మరణం,పేదలు ఎదుర్కొంటున్న సమస్యపై జిల్లాలోని నీల్వాయి పోలీస్ స్టేషన్లో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ లు ఆదివాసి,సిపిఎం నాయకులతో చర్చించారు. సందర్భంగా కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు పెత్తందారులు ఆక్రమించుకున్న భూమిని ఇప్పిస్తూ,వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున రావాల్సిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి,టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నెం,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొడేంకి చందు,టిఏజిఎస్ జిల్లా అధ్యక్షుడు బాగుల రాజన్న, ఏ ఐ ఏ డబ్ల్యూ యు జిల్లా అధ్యక్షుడు ఎం బ్రహ్మయ్య,నాయకులు మరల మల్లేశ్వరి,శంకర్, మల్లేష్, జయక్క, కమల,నాగమల్లు,కన్నయ్య కుటుంబ సభ్యులు స్వరూప,ఎల్లక్క,పోచయ్యలు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గాంధీభవన్ లో జహీరాబాద్ పార్లమెంట్ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఏఐసీసీ సెక్రటరీలు విశ్వా నాథన్, విశ్వనాదల ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు ,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారితోపాటు ప్రతాప్ సింగ్ రాథోడ్, బాన్సువాడ మాజీ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ తోపాటు కమ్మ సత్యనారాయణ, తదితరులు ,పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని హనుమాజీపేట్ గ్రామంలో శుక్రవారం సహకార సంఘం అధ్యక్షుడు సంగ్రామ్ నాయక్ జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 71 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని,రైతులందరూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది, పాలకవర్గం ప్రతినిధులు, స్థానిక నాయకులు,కార్యకర్తలు, రైతులు,పాల్గొన్నారు.

కల్లు సేవిస్తే ఏర్పడే అనారోగ్య సమస్యల గురించి

## నేడు పలు గ్రామాలలో అవగాహన సదస్సు..

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలో గల గాంధారి, పెద్ద గుజ్జుల్, గండివేట, గౌరారం గ్రామ ప్రజలందరికీ ముఖ్య విజ్ఞప్తి ఏమనగా. కల్తీ కల్లు సేవిస్తే ఏర్పడే అనారోగ్య పరిస్థితుల ప్రభావం పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ కార్యక్రమం నేడు ఉదయం 8:00 గంటల నుండి 9:30 గంటల వరకు అలాగే సాయంత్రం 3.00 గంటల నుంచి 6:00 వరకు కలదు. కావున గ్రామ ప్రజలు అందరూ సకలం లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద హాజరు ఇట్టి కార్యక్రమం ను విజయవంతం చేయగలరని కోరుచున్నాను. ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## కల్తీ కల్లు, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్:

కామారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు కల్తీ కల్లు, మాదకద్రవ్యాలు (డ్రగ్స్, గంజాయి) త్రాగడం వల్ల కలిగే అనర్థాలు,అవి మన ఆరోగ్యం పై చూపించే దుష్ప్రభావాల గురించి బిక్కనూర్ గ్రామపంచాయతీ వద్ద శనివారం ఉదయం 8 గంటలకు అవగాహన సదస్సు ను నిర్వహించబడుతుందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ సదస్సుకు అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నారని, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి, ఆశా వర్కర్లు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి రావాలని ఆయన సూచించారు.

# బొగ్గు గని కార్మికులకు కనీస పెన్షన్ రూ.5వేలకు పెంచాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల కనీస పెన్షన్ 5 వేల రూపాయలకు పెంచాలని బిఎంఎస్ జాతీయ నాయకుడు, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి కోరడం జరిగిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఏబికేఎంఎస్ మీడియా ప్రతినిధి యాదగిరి సత్తయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ట్రస్టీ (బిఓటి) 184వ సమావేశం గురువారం ఢిల్లీలో ట్రస్ట్ చైర్మన్ విక్రమ్ దేవ్ దత్త అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమంలో బిఎంఎస్ తరపున లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పెన్షన్ పెరుగుదలతో పాటు, ఎఫ్పిఎస్ 1971 పింఛనుదారులకు ప్రస్తుతం ఉన్న వెయ్యి రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారని, దీనిపై అధికారులు పరిశీలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అదే విధంగా ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈపీఎఫ్) లో పెట్టుబడుల శాతాన్ని 7 నుంచి 10 శాతానికి వరకు పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారని, అదేవిధంగా సిఎంపిఎఫ్ ప్రధాన కార్యాలయంలో సైతం పెట్టుబడులను అజమాయిషీ చేసే యంత్రాంగం సైతం ఉండాలని సూచించారని వివరించారు. సిఎంపీఎఫ్ లో నూటికి నూరు శాతం ఆన్లైన్ పద్ధతి అమలు అయ్యేలా చూడాలని కోరగా, వచ్చే మే నెలాఖరు వరకు పూర్తి చేస్తామని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కోలిండియా యాజమాన్యం నిర్ణయించినట్లుగా సింగరేణి యాజమాన్యం సైతం పెన్షన్ ఫండ్ లో ప్రతి టన్ను బొగ్గు పైన 20 రూపాయలు జమ చేయాలని బోర్డ్ సభ్యులందరూ సూచించగా, సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ అంగీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంపిఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, అదనపు కార్యదర్శి రూహిధర్ బ్రార్, ఆర్థిక సలహాదారుడు నిరుపమ కొట్రు, డిడిజి సంతోష్, బిఎంఎస్ ప్రతినిధి, ట్రస్టీ సభ్యుడు ఆశిష్ మూర్తి, ట్రస్టీ బోర్డులోని మిగిలిన కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-04-2025)m_times of varha main (13-2).qxd 4/19/2025 6:03 AM Page 5

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
19-04-2025


# కొండపైన కొలువవుతున్న శ్రీ శివ భక్త మార్కండేయుడు..

- ఆలయ నిర్మాణానికి మేము సైతం అంటూ ముందుకు వస్తున్న దాతలు..
- దాతలు వస్తు,ధన రూపేనా కానుకల సమర్పించి మార్కండేయ
- అనుగ్రహం పొందగలరు..
- శరవేగంగా సాగుతున్న ఆలయ
- నిర్మాణ పనులు..



టైమ్స్ ఆఫ్ వార్త- గాంధారి

దేవుడు చేసిన మనుషులమైన మనము ఏమిచ్చి వారి రుణం తీర్చుకోగలం.ఏదో మన శక్తికి మించి దేవుని కి ఏదో ఉడత భక్తిగా వస్తు ధన రూపేనా కానుకలు సమర్పించి జన్మ ధన్య మైంది అనుకోవడం తప్ప.అంతే కదా మానవ జన్మ సార్థకం చేసుకోవడానికి పలువురికి సహాయం చేయడం, ఆధ్యాత్మిక చింతన చేయడం అంతకుమించి ఏముంది. కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని నారాయణ గిరి కొండపైన మార్కండ దేవుడు చేసిన మనుషులమైన మనము ఏమిచ్చి వారి రుణం తీర్చుకోగలం.ఏదో మన శక్తికి మించి దేవుని కి ఏదో ఉడత భక్తిగా వస్తు ధన రూపేనా కానుకలు సమర్పించి జన్మ ధన్యమైంది అనుకోవడం తప్ప... అంతే కదా మానవ జన్మ సార్థకం చేసుకోవడానికి పలువురికి సహాయం చేయడం, ఆధ్యాత్మిక చింతన చేయడం అంతకు మించి ఏముంది. కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని నారాయణగిరి కొండపైన మార్కండేయ శివలింగ ఆలయం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆలయాన్ని నిర్మించేందుకు ఆలయ కమిటీ సభ్యులు శక్తికి మించి అహర్నిశలు పాటుపడి మార్కండేయని ఆశీర్వాదంతోనే ఈ పనులు ఇంత చకచక జరుగుతున్నాయని అంతేకాకుండా ముఖ్యంగా మార్కండేయ శివలింగ ఆలయానికి ఉడత భక్తిగా ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తమ వంతు వస్తు ధన రూపేనా సేవలు చేస్తున్న ప్రతి ఒక్కరికి మార్కండేయని ఆశీర్వాదం ఉంటుందని పద్మశాలి సంఘం అధ్యక్షుడు బండి రాజులు అన్నారు. దాతల ప్రోత్సాలంతోటే ఇంతలా శరవేగంగా పనులు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని ఆలయ నిర్మాణానికి ఇంకా డబ్బులు వెచ్చించాల్సిన అవసరం ఉందని స్వామివారి కృపకు పాత్రులు అయ్యే వారు తమ తమ శక్తి మేరకు ఉడత భక్తిగా స్వామి వారి పేరున వస్తున్నాను వస్తు,ధన రూపేనా సమర్పించవచన్నారు.ప్రస్తుతం ఆలయం లో గ్రానైట్ పనులు జరుగు తున్నాయని ఇంకా ప్రారంభానికి మే, నెల 12,13,14 మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా మార్కండేయ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆలయ నిర్మాణం కోసం అహర్నిశలు పాటు పడుతున్న ఆలయ కమిటీ సభ్యులను ప్రతి ఒక్కరిని పేరు పేరునా అధ్యక్షుడు, గుంటూకు అశోక్, బండి రాజులు, పేరు పేరునా కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్బంగా ఏసుక్రీస్తు శిలువ మార్గాన్ని నిర్వహించిన క్రైస్తవులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలోశిలువ మార్గాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ బహిరంగ సిలువ మార్గమునకు చర్చి ఫాదర్ రాఫాయేల్ మరియు మాల ధరించిన క్రైస్తవ స్త్రీలు, పురుషులు. కలసి సిలువ ఎత్తుకొని క్రీస్తు సువార్త తెలియజేశారు.ఈ సందర్భంగా ఫాదర్ ప్రసంగిస్తూ.మానవాళి పాపాలను ఆయన తనపై వేసుకుని సిలువ మరణం పొందారని అన్నారు. ఏసుప్రభు చూపి నటువంటి శాంతి , దయ ,కరుణ,సేవ మొద లగు గుణాలను ఆయన మానవాళికి అందిం చారని తెలిపారు. అంతే కాకుండా ఎవరైతే పేదలకు సహాయం చేస్తారో అక్కడ నేను ఉ ంటాను అని. ఇతరులకు చేసే సహాయం నాకే సహాయం చేసినట్టే అని ఆయన అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో క్రైస్తవ పెద్దలు,నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో ఉన్న పాపాలను మోసిన ఏసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రపంచంలో ప్రజలు చేస్తున్న పాపాలను మోసిన ఏసుక్రీస్తు మరణమే గుడ్ ఫ్రైడే అని కల్వరి మినిస్ట్రీస్ చర్చ్ సిస్టర్ షారోన్ తెలిపారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం లోని కల్వరీ మినిస్ట్రీస్ చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏసుక్రీస్తు పాపుల రక్షకుడని, ఆయనను నమ్మిన వారు నిత్యజీవితం పొందుతారని తెలిపారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా సండే పాఠశాల పిల్లలు యేసు క్రీస్తు సిలువ మరణంపై వేసిన ప్రదర్శన వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ ప్రత్యేక ప్రార్థన లకు బెల్లంపల్లి,మందమర్రి, గోదావరిఖని,మంచిర్యాల, కాగజ్ నగర్, తదితర ప్రాంతాల నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే



టైమ్స్ ఆఫ్ వార్త వైరా

వైరా విచారణ పవిత్ర శుక్రవారం ( గుడ్ ఫ్రైడే) సందర్భంగా విచారణ గురువులు ఫాదర్ మాదానురాజు ఆధ్వర్యంలో సిలువ మార్గం మరియు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పొందిన సిలువ శ్రమలను, పొందిన పాటులను గూర్చి తెలియజేస్తు వైరా పట్టణంలోని సిలువను మోస్తూ, సిలువను ఆరాధిస్తూ, ప్రదర్శనగా బహిరంగ సిలువ మార్గం నిర్వహించారు. ఈ యొక్క సిలువ మార్గంలో గురువులు, దీక్ష తీసుకున్న వారు, క్రైస్తవ మత పెద్దలు, సంఘస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో ఘనంగా గాథ పూజ





టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండలంలో ధర్మారం గ్రామంలో అఖండ హరినామ సప్తహ ఘనంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా శుక్రవారం రోజున గాథ పూజ నిర్వహించామని ధర్మారం గ్రామ భజన మండలి వారు తెలిపారు గ్రామ ఆధ్వర్యంలో సప్తహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ప్రతిరోజు భక్తులకు అన్న ప్రసాదం అందించారు ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు, మరియు భజన మండల్లు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముష్టికుంట్లలో మానవహారం నిర్వహించిన గ్రామ ముస్లిములు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామం లో గ్రామంలోని ముస్లిం సోదరులు శుక్రవారం జుమ్మా నవాజ్ తర్వాత కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ బోర్డు చట్టానికి నిరసనగా ఖమ్మం టు బోనకల్ మెయిన్ రోడ్డుపై మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే రఫీ, ఇలియాజ్, రంజాన్, షాజహాన్, ముస్తఫా, సుకూర్, అబ్దుల్, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు గాంధీనగర్ గ్రామానికి చెందిన ఎస్కే మస్తాన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.60,000ల చెక్కును చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ఓర్స్ వీరభద్రం,గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్ చేతులమీదుగా అందచేశారు.ఈ కార్యక్రమం లోబాబా, నాగేంద్రబాబు, సలీం రాములు, కాసిం ఖాన్ సైదులు, తదితరులు పాలుగోన్నారు.

# పేద ప్రజలకు భట్టి ఒక భరోసా

ఆనం ప్రభాకర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పేద ప్రజలకు డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క ఒక భరోసాని పందిళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనం ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన రూ.60000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం లబ్ధిదారురాలు సంతకాల సుగుణమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన ఎందరో నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క కు రుణపడి ఉ ంటామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ సమర్థవ ంతమైన పాలనకు నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్ధన్ రావు, లింగం రాధాకృష్ణ, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, లబ్ధిదారుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభువు చూపిన మార్గం ఆచరణీయం,ఆదర్శనియం

మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు.



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

యేసు సిలువ వేయబడిన రోజు ను క్రైస్తవులందరూ గ్రూప్ ఫ్రైడే గా జరుపు కుంటారు. శు క్రవారం మండల వ్యాప్తంగా క్రైస్తవులందరూ భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఘనంగా జరుపుకున్నారు. తయారు చేయబడిన సిలువ ఆకారాన్ని యువకులు భుజం పైన మోస్తూ పిల్లలు పెద్దలు మహిళలు యేసు నామం జపిస్తూ విధులు వెంట ఊరేగింపు జరిపారు. అనంతరం చర్చిలలో ప్రత్యేక ప్రార్థన చేయడం జరిగినది. ఈ సందర్భంగా మత పెద్దలు గుడ్ ఫ్రైడే గురించి వివరిస్తూ యేసు యొక్క పునరుత్థానం, పాపం, మరణంపై అతని విజయం క్రైస్తవ వేడుకల పరాకాష్టను సూచిస్తుందని, దీని కారణంగా శుక్రవారం, యేసు శిలువ వేయబడిన రోజును గుడ్ ఫ్రైడే అని కూడా పిలుస్తారని అన్నారు.ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ, సాటి వారి పట్ల ప్రేమ, గౌరవంతో ఉండాలని, శాంతి సమాధానంతో ఏసు ప్రేమలో జీవించాలని ప్రార్థించారు.

# నాగులవంచలో ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో శిలువ మార్గం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



గుడ్ ఫ్రైడే క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ క్రైస్తవులు, యేసు మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆ యేసు క్రీస్తు శిలువ వేయబడి ప్రజలకు మార్గదర్శక నిలిచింది అని ప్రపంచ మానవాళి కోసం ఆయన పాటుపడిన తపన ప్రజలను పాపం నుంచి విడిపించి అతను శిలువ వేయపడ్డాడు దానికి గుర్తుగా ఈ రోజు సిలువ మార్గం నిర్వహించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. గురువులు, సంఘస్తులు, విశ్వాసులు, మత పెద్దలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-04-2025)m_times of varha main (13-2).qxd 4/19/2025 6:03 AM Page 6



## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికే

# జై బాపు, జైభీం, జై సంవిధాన్ పాదయాత్ర






- మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు అమలుపరచాలి
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

పార్లమెంట్ సాక్షిగా భారతీయ జనతా పార్టీ అగ్ర నేతలు బిఆర్ అంబేద్కర్‌ను అవమానించారని వారికి ప్రజాస్వామ్యం పట్ల విలువలు లేవని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శించారు. రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్. నినాదాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లడానికి గృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. లిఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ పాదయాత్రను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణంలోని ఆచార్య వినోబా భా వే మందిరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పాదయాత్ర చేపట్టినారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. జాతిపిత ఆత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, వారి సిద్ధాంతాలను నేటి యువత అమలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం పోచంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వడ్ల కొనుగోలు కేంద్రానికి స్థలం లేకపోవడంతో ప్రైవేట్ స్థలం లీజు తీసుకొని నడపాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా జలాల్ పూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం ఐదు ఎకరాల భూమిని అలా చేయడం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యాన్ని 500 బోనస్ ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. ఎసిబిసి ఎస్‌టి హాస్టలకు సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వారి మెయిల్ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గానుగబండ చెరువులో ఆకట్టుకుంటున్న తామర పుష్పాలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ చెరువులో తామర పుష్పాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. చెరువు కట్ట నుంచి వెళ్తున్న స్థానిక ప్రజలకు ప్రయాణికులకు తామర పుష్పాలు కనువిందు చేస్తున్నాయి. తామర పుష్పాలు అందంగా ఉండడంతో వాటి పక్కన నిలబడి ఫోటోలు తీసుకుంటున్నారు. స్థానికులు తామర పుష్పాలు,తామర గింజలను సేకరిస్తున్నారు. తామర గింజలు ఎంతో ప్రియమైనవి ఆరోగ్యకరమైనవి.



## రూ.20 వేల ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ములుగు పక్కన ఉన్న ఘనపూర్ గ్రామం నుంచి బ్రతకటానికి ప్రొద్దుటూరు గ్రామం వచ్చిన నిరుపేద ముస్లిం కుటుంబంలో బాలుడు యాకుబ్ అనుకోని పరిస్థితులలో బావిలో పడి చనిపోవడం జరిగింది. ఆ కుటుంబ దయనీయ పరిస్థితి చూసి చలించిన పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య దగ్గర వుండి యాకుబ్ మృతదేహాన్ని బయటకు తీపించి ,ఆటో రవాణా ఖర్చులు బరించి వారి సొంత గ్రామానికి పంపించడం జరిగింది.ఇది చూసి చలించిన ప్రొద్దుటూర్ గ్రామ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి వారి కుటుంబానికి 20,000(ఇరవై వేల)రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సహాయ, సహకారాలు అందించిన పెంట్యాల పుల్లయ్య కి, ప్రొద్దుటూరు గ్రామ ప్రజలకు ఆ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# అక్రమ నిర్మాణాలు అన్ని మీ అనుచరులవే..

- విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకో.. : ఎమ్మెల్యే కృష్ణా రావు..
- ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు అవాస్తవం
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది స్వయంగా ఎమ్మెల్యే నే..
- ఎమ్మెల్యేకు కాంగ్రెస్ యువనేత యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





ప్రజావాణి కార్యక్రమం వచ్చిందంటే కాంగ్రెస్ నాయకులు ఎగే సుకుని వెళ్లి ఇండ్లు కట్టే వాళ్లపై ఫిర్యాదులు చేసి లక్షల రూపా యలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, లేదంటే కూల్చి వేయిస్తున్నారని, ఇదంతా అధికారుల ప్రోద్బలంతో నడుస్తోం దన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరో పణలు అవాస్తవమని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది స్వయంగా కూకట్ పల్లి ఎమ్మెల్యేనేనని, దొంగే దొంగా... దొం గా... !అని అరిచినట్లు ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అనుచరుల అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయడానికి వెళితే ఎమ్మెల్యే బతిమిలాడి వెనక్కు వచ్చేయమని ప్రాధేయపడటం సిగ్గుచేటు అన్నారు. బాలానగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనుచరులైన సతీష్ అరోరా, డేవిడ్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిలు అక్రమ నిర్మాణాలను కడుతున్నారని, వాళ్లపై ఫిర్యాదులు వెళ్లేసరికి, పుండు మీద కారం చల్లినట్లు కాగానే అక్రమంగా నిర్మించిన భవనాలను అధికారులు సీజ్ చేస్తున్నారని, లేదంటే అడిగినంత లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారని, అధికారులు కూడా కుమ్మక్కై అయ్యారని లేనిపోని మాటలు ఎమ్మెల్యేకు చెప్పి ఎక్కించి, ఎమ్మెల్యేను ఉసిగోలిపారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యేకు కూడా తెలుసు వీళ్ల అక్రమ నిర్మాణాలు, కాకపోతే ఏమీ చేయలేడు, ఎందుకంటే అనుచరగణ. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నవాళ్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించింది మీరు కాదా, ఎమ్మెల్యే..? ఇప్పుడు మీరు ఇలా అంటారని తెలిసే ఆనాడే మీ అనుచరులు నిర్మించే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేశాము. పేదవాళ్ళు రెండంతస్తులకు అనుమతులు తీసుకుని ఒక అంతస్తు ఎక్కువ వేస్తే అటువంటి వాళ్లను కూడా వదలకుండా మొత్తం భవనాన్ని సీజ్ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నదానిలో ఎక్కడా నిజం లేదని అన్నారు. సతీష్ అరోరా పేదవాడా? డేవిడ్ పేదవాడా..? పండాల సతీష్ గౌడ్ పేదవాడా..?ఆవుల రవీందర్ రెడ్డి పేదవాడా...?

## రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే పార్టీలకు బుద్ధిచెప్పాలి

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్‌లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు సౌజన్యంలో, డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పాండురంగ నగర్ కాలనీ లోని పిజేఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మోతీనగర్ చౌరస్తా వరకు నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు జోజమ్మ, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షరాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో ఆదర్శ యువజన సంఘం నూతన కార్యవర్గం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఆదర్శ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యుడు 1 అధ్యక్షుడు బొజ్జ, బాల్ రాజ్,2 అధ్యక్షుడు రాచకొండ అశోక్, క్యాషి యర్ గోలకొండ బాల్ లింగం, రైటర్స్, సింగిలి సంతోష్, రాచకొండ బాబు, సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకో బడిన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మేమం దరం మాకు కట్టుబడిన పదవిని కార్యవర్గ సభ్యులం కుల సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చిన మీ ముందుంటామని సభ్యులకు హామీ ఇచ్చారు.

## ఎల్ ఎన్ టి ఫైనాన్స్ వేధింపులు తాళలేక ఇసంపల్లి సైదా ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





ఎల్ యన్ టి కంపెనీ ఫైనాన్స్ వేధింపులు తాళ్లలేక బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఇసంపల్లి సైదా బుధవారం సాయంత్రం పురుగుమందు తాగిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే హుటాహుటిన ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం పల్స్ హాస్పటల్ నందు చేర్పించడం జరిగింది అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11 గంటల సమయంలో మరణించడం జరిగింది ఈ మరణానికి కారణమైన ఎల్ ఎన్ టి ఫైనాన్స్ ఏజెంట్లు దాని యజమాన్యం బాధ్యత వహించాలని కుటుంబ సభ్యులు తెలిపారు. గత మంగళవారం ఫైనాన్స్ వాళ్లు ఇంటికి వచ్చి లోను తీసుకున్నప్పుడు నీకు కట్టాలని తెలియదా అంటూ దురుసుగా మాట్లాడి ఇష్టం వచ్చినట్లు బెదిరించారు. ఫోన్ కూడా చేసి అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేశారు డబ్బులు కట్టలేనప్పుడు ఎవరు తీసుకోమన్నారు లోన్ ఎందుకు తీసుకున్నారని సూటిపోటి మాటలతో అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారని తండ్రి ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పది రోజులు గడువు అడిగిన వినకుండా ఎల్ ఎన్ టి ఫైనాన్స్ యజమాన్యం ఏజెంటు కావాలని వేధింపులకు గురి చేశారు . దానితో సైదా మనోవేదనకు గురై పురుగుమందు తాగినాడు సైదా తండ్రి పది రోజుల్లో కడతాం చెప్పడం జరిగింది నా కుమారుని మీరు అడగవద్దు నేను కడతానని తండ్రి చెప్పాడు అయిన ట్రాక్టర్ ని తీసుకెళ్తామని వేధింపులకు గురి చేశారు మా కుమారుడి మరణానికి కారణమైన ఎల్ ఎన్ టి ఫైనాన్స్ యజమాన్యం బాధ్యత వహించాలని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై తన భార్య మాధవి పోలీస్ స్టేషన్ల కంప్లైంట్ చేయగా ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
19-04-2025



# ఉత్తునూర్ విడిసి చైర్మన్‌గా గుడ్ల శ్రీకాంత్‌రావు





టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామ విడిసి చైర్మన్ గా గుడ్ల శ్రీకాంత్‌రావు ఎన్నికయ్యారు. శుక్రవారం విడిసి ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్ కు ముగ్గురు పోటీ చేశారు. అరిగే గణేష్ కు 4 ఓట్లు రాగా, గుడ్ల శ్రీకాంత్ రావుకు 17 ఓట్లు, గోగునూరు బాలయ్యకు 17 ఓట్లు సమానంగా వచ్చాయి. ఇద్దరి అభ్యర్థులను డ్రా తీయగా గుడ్ల శ్రీకాంత్ రావు గెలుపొందినట్టు ప్రకటించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ళ వద్ద బానసంచ, టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీకాంత్ రావు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించినందుకు కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కోశాధికారిగా వాగుమరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. వైస్ చైర్మన్ గా మానంజి చిన్న వీరన్న, ప్రధాన కార్యదర్శిగా ఒడ్డె కిషన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన నివేదికపై క్యాబినెట్‌లో వ్యతిరేకత లేదు

**:సిఎం సిద్ధరామయ్య**

'కుల గణన'గా పేర్కొంటున్న సాంఘిక, విద్యా విషయక సర్వే నివేదికపై రాష్ట్ర మంత్రివర్గ ప్రత్యేక సమావేశంలో వ్యతిరేకత ఏమీ వ్యక్తం కాలేదని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం స్పష్టం చేశారు. నివేదికపై చర్చించేందుకు గురువారం సాయంత్రం మంత్రివర్గ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మీడియాలో ఒక వర్గం తెలియజేసినట్లుగా చర్చల సమయంలో మంత్రులు పరస్పరం గట్టి వాదనలకు దిగలేదని కూడా ఆయన స్పష్టం చేశారు. 'గురువారం, మంత్రివర్గంలో దానిపై (కుల గణన నివేదికపై) చర్చించారు, అది అసంపూర్ణం, మరొక రోజుకు వాయిదా వేశారు. తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆ అంశంపై చర్చిస్తారు. ఎవ్వరూ దానిని వ్యతిరేకించలేదు' అని సిద్ధరామయ్య చెప్పారు. సిద్ధరామయ్య బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, మంత్రులు కొందరు పరస్పరం గట్టిగా వాదించారన్న మీడియా వార్తలు అసత్యం' అని అన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీవ్ర స్థాయిలో ఎటువంటి వాదనలూ జరగలేదని ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా స్పష్టం చేశారు. శివకుమార్ బెంగళూరులో విడిగా విలేకరులతో మాట్లాడుతూ, 'మేము మా అభిప్రాయాలు పంచుకున్నాం. అంతే. పెద్ద గొంతుతో మాట్లాడడం లేదా వాదనలు చేయడం వంటివి ఏమీ జరగలేదు. సూచనలు ఇవ్వడమైంది, అంతకు మించి ఏమీ నిర్ణయించలేదు' అని వివరించారు. సర్వే కోసం ఉపయోగించిన కొలబద్దలను మంత్రివర్గం చర్చించిందని, సీనియర్ అధికారుల నుంచి మరింత సమాచారాన్ని, సాంకేతిక వివరాలను కోరిందని రాష్ట్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ



మంత్రి హెచ్‌కె పాటిల్ గురువారం సమావేశం అనంతరం వెల్లడించారు. మంత్రివర్గం సర్వే నివేదికపై మే 2న మళ్లీ చర్చించి, నిర్ణయం తీసుకుంటుందని పాటిల్ తెలిపారు.

# మా చట్టాలు ఉల్లంఘించొద్దు

(మొదటి పేజీ తరువాయి)..

అమెరికాలో విదేశీ విద్యార్థులకు గడ్డుకాలం నడుస్తోంది. గత కొన్ని వారాల వ్యవధిలోనే వెయ్యి మందికి పైగా అంతర్జాతీయ విద్యా ర్థుల వీసాలను, వారి చట్టబద్ధ హెూదాను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నేప థ్యంలో తమకు న్యాయం చేయాలంటూ బాధి తుల్లో పలువురు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. విద్యార్థుల చట్టపరమైన హెూదాను రద్దు చేయడానికి ఫెడరల్ ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలతో వందలాది మంది నిర్బంధం, బహిష్కరణ ముప్పు ముంగిట్లో నిలిచారు. చిన్నచిన్న కాలేజీలతో పాటు హార్వర్డ్, స్టాన్ ఫోర్డ్ వంటి ప్రైవేట్ వర్సిటీలు, యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్, ఒహియో స్టేట్ యూని వర్సిటీ వంటి పెద్ద ప్రభుత్వ సంస్థల్లోని విద్యా ర్థులు ఈ జాబితాలో ఉన్నారు. అసోసియేటెడ్ ప్రెస్ అంచనాల ప్రకారం.. గత మార్చి చివరివారం నుంచి ఇప్పటి వరకూ అమెరికా వ్యాప్తంగా 160 కాలేజీలు, వర్సిటీలకు చెందిన కనీసం 1,024 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. ఇంత హఠాత్తుగా తమ వీసాలు రద్దు చేయడానికి ప్రభుత్వం వద్ద సమర్థనీయ కారణాలేవీ లేవని డీహెచ్ఎసకు వ్యతిరేకంగా కోర్టుల్లో దావాలు వేస్తున్న విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

# భూ భారతితో సామాన్య రైతులకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)..



చూపించే దిశగా భూ భారతి చట్టం రూపొందించి, చట్టం చేసిన 90 రోజుల్లోనే విధి, విధానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ భారతి పోర్టల్‌లో రైతు సమస్యలపై దరఖాస్తు చేస్తే ముందుగా తహశీల్దార్ పరిధిలో ఉంటుందని, తహశీల్దార్ చేయకపోతే ఆర్డిఓ, అదనపు కలెక్టర్ సరిచేయాలని, కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కారం చూపాలని చూపినట్లయితే ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నట్లు అందులో సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా ఉంటుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాద్‌లోని రెవెన్యూ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. రైతుల సమస్యలు తీర్చడానికి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించడం జరిగిందని, చట్టాన్ని అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అధికారులు నిబద్ధతలో పనిచేయాలని, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి స్వయంగా కలెక్టర్లు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చెప్పిన మాట వినలేదని విఆర్వో, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి, 23 వేల మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక అధికారి ఉండాలనే ఉద్దేశంతో తిరిగి గ్రామపాలనాధికారుల వ్యవస్థ తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిష్కంచేందుకు కృషి చేస్తారన్నారు. పేదవారికి, సామాన్య రైతులకు ఉపయోగపడే విధంగా భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరును ప్రశ్నిస్తే తప్పా..!

**గునిగంటి కమలాకర్ డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



గిరిజన కుటుంబం నుంచి ఉన్నత చదువు, ప్రజా వైద్యుడిగా పేరుగాంచి, ప్రజా సేవకై ఇంకో అడుగు ముందుకు సాగాలన్న సదుద్దేశంతో, ప్రజా క్షేత్రంలో నిలబడి, ప్రజలకు చేరువై అత్యధిక మెజారిటీ తో గెలిచి, నియోజక వర్గంలో పేరుకుపోయిన అవినీతిని ఏరిపారేస్తున్న వైద్యుడు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌డాక్టర్ రామచంద్రునాయక్ నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత. డోర్నకల్ నియోజక వర్గంలో గడిచిన ఈ 16 నెలల అతి తక్కువ కాలం లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అభివృద్ధి ప్రదాత మన ఎమ్మెల్యే చిన్న గూడూరు మండలంలో ఇంత తక్కువ వ్యవధిలోనే మూడున్నర కోట్ల పనులు పూర్తీ చేయించిన ఘనత ఎమ్మెల్యేమరియు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్‌కే సొంతం. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా, ప్రజా పాలనలో ప్రజలతో మమేకమైన ప్రజా నాయకుడు. అధోగతి పాలవుతున్న రాష్ట్రాన్ని కుటుంబ పాలనకు విముక్తికై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని స్థాపించి తెలంగాణ ప్రజల కష్టాలను తీరుస్తున్న క్రమం చూస్తుందే కదా... అదే విధంగా మన నియోజక వర్గంలో ప్రతి ఒక్క ST , SC, BC, మైనారిటీ వర్గాల ఎదుగుదలే లక్ష్యంగా సేవ చేస్తున్న నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ సంక్షేమ పథకాల తమ నియోజకవర్గ ప్రజలకు అందించడమే కాకుండా ఎక్కువ శాతం ప్రజలు లబ్ధి పొందేలా ఆయన తీసుకునే చొరవ అభినందనీయం అలాగే నియోజక వర్గ అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలు అహర్నిశలు ప్రజల అభివృద్ధి గురించి పరితపించే విధానం ఆయనని మరింత ప్రజలకు చేరువచేసింది. కార్యకర్తలకు పెద్దదిక్కు : తన గెలుపునకు కృషి చేసిన వారికి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఎల్లప్పుడూ అండదండగా ఉంటూ వారికి తోడ్పాటు ఇస్తున్న సందర్భాన్ని మనం చూస్తున్నాం. పార్టీకి సంబంధించిన మరియు పాలనకు సంబంధించిన ఏ విషయమైనైనా ప్రజాభిప్రాయ సేకరణ తరువాతే నిర్ణయం తీసుకోవడం అనేది ఆయన కార్యకర్తలకు, ప్రజలకు ఇచ్చే గౌరవం కనిపిస్తుంది. కార్యకర్తలు, మంచి నాయకులుగా ఎదగాలి, ప్రజా ప్రతినిధులుగా అవకాశాన్ని అందుకొని గ్రామ, మండల అభివృద్ధి లో భాగస్వామ్యులు అయ్యేలా, క్రమశిక్షణ గల నాయకులుగా ఉండాలి అనే ఆయన సూచించే విధానం ప్రజల దృష్టిలో గొప్ప స్థానం పొందిన నాయకుడు రామచంద్రునాయక్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సాధారణ కార్యకర్తకు మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇవ్వడం అనేది, పార్టీ కార్యకర్తలపట్ల ఆయనకు ఉన్న ఆలోచన విధానంను తెలియచేస్తుంది. గతంలో కార్యకర్తలు నాయకులుగా ఎదిగిన సందర్భాన్ని ఎప్పుడైనా మన నియోజక వర్గంలో చూశామా?.. కేవలం కుటుంబ సభ్యులు, బంధువులు తప్పా. నియోజక వర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను కార్యకర్తలకు కాంట్రాక్ట్ ఇచ్చే క్రమములో ఎలాంటి కమీషన్ లు తీసుకోకుండా నాణ్యతలో కూడిన పనులు జరిగేలా చూస్తూ కార్యకర్త పక్షాన నిలబడే నేత, గతంలో మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు కమీషన్ లేకుండ పనులు అప్పజెప్పడం చూశామా?. కార్యకర్తలకు అండగా నిలబడతాడు అనడానికి ఇదే నిదర్శనం.కొంతమంది కావాలని మీ ఆలోచనలను తప్పుగా వక్రీకరించి చెసే దుష్ప్రచారాలను ప్రజలు గా మేము నమ్మడం లేదు.. ప్రజలగురించి మంచి ఉద్దేశం ఉన్న మీకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటదని తెలియచేస్తున్నాము. మా కార్యకర్తలకు బలం మా/మన ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మా నాయకుడిపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యేఅభిమానులుగా పార్టీ కార్యకర్తలుగా హెచ్చరిస్తున్నాము. రామచంద్రునాయక్ అభిమానులు అంటే మంచికి మంచి, చెడుకు చెడు అని గుర్తుచేస్తున్నాము, చెడును ఎదుర్కోవడానికి ఎంతదూరం అయినా ప్రభుత్వ విధానాలకు లోబడి ప్రతిచర్యఉంటుందని మరోసారి గుర్తుచేస్తున్నాము.

# పంజాబ్ అదుర్స్
## సొంతగడ్డపై బెంగళూరుకు హ్యాట్రిక్ ఓటమి



**బెంగళూరు:** పంజాబ్ కింగ్స్ నుంచి మరో అదిరిపోయే ప్రదర్శన. పటిష్ట బ్యాటింగ్ లైనప్ కలిగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఆ జట్టు బౌలర్లు వంద పరుగుల్లోపే కట్టడి చేయగా.. బ్యాటింగ్‌లో నేహల్ వధేరా (19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 33 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. దీంతో శుక్రవారం జరిగిన ఈ లోస్కోరింగ్ థ్రిల్లర్‌లో పంజాబ్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. అటు తమ సొంత మైదానంలో బెంగళూరుకిది హ్యాట్రిక్ ఓటమి. అంతకుముందు సాయంత్రం నుంచే వర్షం కురవడంతో నిర్ణీత సమయానికి టాస్ వీలు పడలేదు. అంతకంతకూ వర్షం తీవ్రం కావడంతో మ్యాచ్ నిర్వహణపై కూడా సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే రాత్రి తొమ్మిది గంటలకు కాస్త తెరిపినివ్వడంతో మ్యాచ్‌ను 14 ఓవర్లకు కుదించారు. దీంతో రాత్రి 9.45కు మ్యాచ్ ఆరంభమమైంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 14 ఓవర్లలో 9 వికెట్లకు 95 పరుగులు చేసింది. టిమ్ డేవిడ్ (26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 నాటౌట్), రజత్ పటీదార్ (18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్‌తో 23) మినహా తొమ్మిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పెవిలియన్‌కు చేరారు. జాన్సెన్, చాహల్, హర్‌ప్రీత్, అర్షదీపలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో పంజాబ్ 12.1 ఓవర్లలో 5 వికెట్లకు 98 పరుగులు చేసి నెగ్గింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా టిమ్ డేవిడ్ నిలిచాడు.

నేహల్ అండతో..: స్వల్ప ఛేదనే అయినా పంజాబ్ కూడా తడబడింది. బెంగళూరులా టపటపా వికెట్లు కోల్పోకున్నా.. పరుగులు మాత్రం అంత సులువుగా రాలేదు. చివర్లో నేహల్ వధేరా అండగా నిలిచి జట్టును గట్టెక్కించాడు. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య (16), ప్రభ్‌సిమ్రన్ (13) మాత్రం ఉన్న కాసేపే అయినా జోరు ప్రదర్శించారు. తొలి వికెట్‌కు 22 పరుగులు జోడించాక మూడో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్‌ను భువీ అవుట్ చేశాడు. హాజెల్‌వుడ్ తన వరుస ఓవర్లలో ప్రియాన్ష్, శ్రేయాస్ (7)లతో పాటు కుదురుకున్న ఇన్‌గ్లిస (14)ను అవుట్ చేయడంతో పంజాబ్‌పై ఒత్తిడి పెరిగింది. అయితే ఆరంభంలో ఇబ్బందిపడిన నేహల్ ఆ తర్వాత బ్యాట్ ఝుళిపించాడు. తొమ్మిదో ఓవర్‌లో 4,6తో 10 రన్స్ సాధించగా.. హాజెల్‌వుడ్ తన చివరి ఓవర్‌లో రెండు పరుగులే ఇచ్చి కట్టడి చేశాడు. ఈ దశలో నేహల్ 11వ ఓవర్‌లో 6,4తో పాటు బైస్ రూపంలో బౌండరీ రావడంతో 15 రన్స్ సమకూరాయి. అయినా 18 బంతుల్లో 17 రావాల్సి ఉండడంతో ఈ పిచ్‌పై ఏమైనా జరగవచ్చని అంతా అంచనా వేశారు. పైగా 12వ ఓవర్‌లో శశాంక్ (1)ను భువీ అవుట్ చేసి బెంగళూరులో కాస్త జోష్ నింపాడు. కానీ వధేరా అదే ఓవర్ ఆఖరి రెండు బంతులను 6,4గా మలిచి సమీకరణం 12 బంతులు 5 పరుగులకు మార్చడంతో ఫలితం అర్థమైంది. అటు స్టొయినిస్ (7 నాటౌట్) సిక్సర్‌తో 11 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.

డేవిడ్ ఒక్కడే..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు ఇన్నింగ్స్‌లో ఏడో నెంబర్ బ్యాటర్ టిమ్ డేవిడ్ ఆటతీరు మినహా చెప్పుకోవడానికేమీ లేదు. అతనొక్కడే 50 పరుగులు చేయగా.. మిగిలిన జట్టు చేసింది 45 పరుగులే కావడం గమనార్హం. కెప్టెన్ రజత్ పటీదార్ ఫర్వాలేదనిపించాడు. ఇక మిగిలిన బ్యాటర్లు పంజాబ్ బౌలర్ల జోరుకు ఇలా వచ్చి అలా పెవిలియన్ చేరారు. పిచ్ స్లోగా మారినా భారీ స్కోరు ప్రత్యర్థి ముందుంచాలనే ఆలోచనతో షాట్లకు వెళ్లడం దెబ్బతీసింది. అటు పంజాబ్ ఫీల్డర్లు అద్భుత క్యాచ్‌లతో ఆకట్టుకున్నారు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ఫిల్ సాల్ట్ (4)ను అవుట్ చేసిన పేసర్ అర్షదీప్, తన తర్వాతి ఓవర్‌లోనే విరాట్ కోహ్లీ (1) పనిబట్టాడు. ఇక ఆ తర్వాత బౌలర్లు జాన్సెన్, చాహల్ కట్టడి చేయడంతో 42/7 స్కోరుతో బెంగళూరు పీకల్లోతు కష్టాల్లో పడింది. అప్పటికి తొమ్మిది ఓవర్లు కూడా పూర్తి కాలేదు. ఈ స్థితిలో జట్టుకు టిమ్ డేవిడ్ ఆపద్బాంధవుడయ్యాడు. భువనేశ్వర్ (8)తో ఎనిమిదో వికెట్‌కు 21 పరుగులు జోడించాడు. ఇక, చివరిదైన 14వ ఓవర్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతో జట్టు స్కోరును 90 దాటించిన డేవిడ్.. 26 బంతుల్లో అర్ధ సెంచరీని కూడా పూర్తి చేసుకున్నాడు. అలాగే హాజెల్‌వుడ్ (0 నాటౌట్)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు అజేయంగా 32 పరుగులు జోడించాడు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ జెల్ల మురళి

**కామ్రేడ్ జెల్ల మురళి సంస్మరణ సభలో బిఓసి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ అనురాధ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి, ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ జెల్ల మురళి అని ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణాల కార్మిక సంఘం బి ఓ సి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ అనురాధ అన్నారు. జెల్ల మురళి సంస్మరణ సభ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బోర్గం (పి) శ్రామిక నగర్ గూడెంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా పెట్టుబడిదారులు శ్రామిక వర్గాన్ని శ్రమను దోచుకుంటూనే ఉన్నారని అన్నారు. ఆ దోపిడీ వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఇన్నేళ్లు మురళి పోరాడి శ్రామికుల పక్షాన నిలబడ్డారని తెలిపారు. పీడిత ప్రజలకు సమాన అవకాశాలు ఇవ్వాలని కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మురళి కోరుకున్నాడని అన్నారు. నిజామాబాద్ నగరంలో వందలాది మంది పేద కుటుంబాలకు ఇండ్ల పట్టాల ఉద్యమంలో మురళి అన్న ముందున్నాడని, మురళి అన్న జీవించినంత కాలం కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి ఆదర్శంగా ఉన్నడని, ఆయన మరణం విప్లవోద్యమానికి తీరనిలోటని అన్నారు. ఎమ్ కావాలో ప్రశ్నించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు... ఆకుల పాపయ్య మరో వక్త సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వ హిందుత్వ రాజకీయాలు ప్రజలకు ఏం కావాలో ప్రశ్నించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో మొత్తం శ్రామిక వర్గంలో హిందూ మతంలో ఉన్న కార్మిక వర్గమే ఎక్కువ శాతం ఉన్నదని మరి అలాంటి కార్మిక వర్గానికి నీడ, తిండి, మౌలిక సదుపాయాలు, ఉద్యోగాలు, శ్రమకు తగ్గ వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ విధానాలపై ప్రజలు, శ్రామిక వర్గం కళ్ళు తెరవాలని, మతం పేరుతో చేస్తున్న దోపిడి, మోసం ను తిరస్కరించాలని కోరారు. నిజామాబాద్ నగరంలో ఐఎఫ్టియు సంఘ నిర్మాణాన్ని విస్తృతం చేయడంలో కీలకపాత్ర ఉందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో విఫలమవుతున్నాయని, దేశంలోని వనరులను కొంత మంది పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని అన్నారు. ప్రజల్ని, కార్మిక వర్గంను ఏకం చేసి, కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించినప్పుడే కామ్రేడ్ జెల్ల మురళి కి నిజమైన నివాళి అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. ఈ సభలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, ఎన్ దాసు, నీలం సాయిబాబా, మల్లిఖార్జున్ లు ప్రసంగించారు. డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నగర కార్యదర్శి సాయి బాబా, ఇఫ్టు నాయకులు సూర్యశివాజీ, శివకుమార్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ, భారతి, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు సాయిరెడ్డి, సత్యం, బండమీద నర్సయ్య, రమేష్, జన్నారపు రాజేశ్వర్, గంగాధర్, నతా నీయల్, కుటుంబ సభ్యులు, శ్రామిక నగర్ గూడెం ప్రజలు పాల్గొన్నారు.